بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 07.08.2015 (Telugu)

**ఎవరో ఒకరికి అంకితమగుట, లేనిచో మనశ్శాంతి పొందలేని స్వభావమును మానవునిలో అల్లాహ్ తఆలా పుట్టించెను. ఇహ, పరలోకము రెండు కలిగే, ఒకరికి అంకితమగు ఉత్తమ పద్ధతి ఏమనగా మానవుడు అల్లాహ్ తఆలాకు అంకితమై అందుకు కృషి చేయవలెను.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 07.08.2015 తేదీన ఫ్రంక్‌ఫర్ట్ - జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంఘటనలను చదివినప్పుడు లేదా విన్నప్పుడు వారి స్వభావము, సత్యమును గుర్తించుటకు వారి వ్యాకులత, తమ ప్రాణము, ధనమును త్యాగము చేయు వ్యాకులత, ప్రయత్నము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారి ప్రేమనురాగమును తమ తమ ఉత్సాహము, ఆలోచన ప్రకారము ప్రమాణము, దాని బహిర్గత కనిపించును. వీరు మొదటి వారితో కలిసేందుకు తమ తమ పద్ధతిలో బాధ్యతను నిర్వర్తించు వారగుటకు కృషి చేసేవారు. ప్రతి ఒక్కరికి ఒక్కో విధానముండెను. వారిని చూచిన వారు, వారితో సన్నిహిత సంబంధమున్న వారు, తమ తమ విధానము, ప్రవర్తనపరంగా, తమ తమ స్థోమత మేరకు ఉపదేశము పొందిరి. లేదా కొన్ని విషయములతో ఫలితమును రాబట్టిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు స్వయముగా ఆయా అనుచరలలో యుండిరి. దాదాపు అనుచరులందరితో లేదా కనీసం వారు సంఘటనలు ప్రస్తావించే వారితో వారికి స్వంత సంబంధముండెను. అనుచరుల సంఘటనలను ప్రస్తావించుచు, వాటి ఫలితములను వారు బహిర్గతపరచినప్పుడు, ఆయా ఉపదేశముల ప్రత్యేక ప్రభావము హృదయముపై పడును. ఒక్కో సారి మనము ఒక సంఘటనను ఒక రకంగా ఆలోచించెదము. కాని గ్రహించినచో వివిధ కోణములు ముందుకు వచ్చును. ఒకే సంఘటన వివిధ రకాలుగా ఉపదేశమగును.

ఉదా॥ మౌల్వీ బుర్హానుద్దీన్ జీహ్‌లమీ సంఘటన గలదు. దీనిని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తమ పద్ధతిలో ప్రస్తావించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మౌల్వీ బుర్హానుద్దీన్ గారు మొదటి సారి కలిసిన సంఘటనను కూడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రస్తావించిరి. ఇదొక విచిత్రమైన సంఘన అనేవారు. నేను (అనగా మౌల్వీ బుర్హానుద్దీన్ గారు) ఖాదియాన్ వచ్చినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుర్దాస్‌పూర్‌లో యుండిరి. అందుకే అక్కడికి వెళ్ళితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విడిది చేసిన గృహమునకు ఒక ప్రక్కన తోట యుండెను. కీ॥శే॥ హామిద్ అలీ గారు ద్వారము వద్ద కూర్చొనిరి. లోనికి వెళ్ళుటకు అతను అనుమతించలేదు. కాని నేను రహస్యముగా తలుపు వద్దకు చేరుకొని, చిన్నగా తలుపు తీసి చూడగా హజ్రత్ గారు అటు ఇటు నడుచుచు, త్వర త్వరగా అడుగులు దూరము దూరము వేయుచండిరి. మౌల్వీ గారిట్లనిరి. నేను వెంటనే వెనక్కి జరిగి, వేగముగా అడుగులు వేయుచున్న ఈ వ్యక్తి సత్యవంతుడే, తప్పక ఇతను ఏదో సుదూర ప్రాంతమునకు చేరుకోవలసి యున్నది, అందుకే ఇంత వేగముగా అడుగులు వేయుచున్నాడని నేను భావించితిని. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లందురు. వహాబీ (ఒక వర్గము) అయినను మౌల్వీ గారు ఈ విధముగా ఆలోచించుట చాలా విచిత్రకర విషయము. ఎందుకనగా సాధారణముగా వీరు పట్టు వీడకుండా మొండిగా వ్యవహరింతురు. ఇక్కడ మీరు గమనించవచ్చును! అల్లాహ్ తఆలా మౌల్వీ గారికి సత్యమును గ్రహించు అనుగ్రహము ప్రసాదించదలచినందున ఎటువంటి పవిత్ర ఖుర్ఆన్ నిదర్శనము, హదీస్ నిదర్శనము లేదా మరే నిదర్శనమును అర్థము చేసుకునే ఆలోచన కలుగలేదు.

హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ గారి సత్యస్వభావము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తర్వగా నడుచుటనే సత్య సంకేతముగా భావించెను. అల్లాహ్ తఆలా ప్రత్యేక ఆప్యాయత చూపు మౌల్వీ గారిపై పడెను.

ఎందుకనగా నిదర్శనములను విని, సంకేతములను చూచి కూడ నమ్మని వారుందురు. వహాబీలందరు కఠిన హృదయులుగా యుంటారని మనము అనుట కూడ సమంజసము కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమును విశ్వసించి, వారి బైఅత్ చేసిన వేలాది మంది ఆఫ్రికాలో యున్నారు. సువార్తవాణి ఎల్లప్పుడు అవసరముండవలెననే భావన వారికి కూడ కలిగినది. దైవ మిత్రులు, సందేశహరులు వర్షము వలె యుందురు, వారి రాకతో భూమి సశ్యశ్యామలముగా యుండునని వారికి తెలిసినది. కనుక ఆధ్యాత్మిక సస్యశామలము కొరకు దైవవాణి కొనసాగుట తప్పనిసరి.

హజ్రత్ సేఠ్ అబ్దుర్రహ్మాన్ మద్రాసి గారిదొక సంఘటన గలదు. వారు ఎంతో విధేయులైయుండిరి. అతిగా ప్రచారము చేసేవారు. ప్రారంభములో వారి ఆర్థిక స్థితి చాలా మంచిగా యుండెను. అప్పుడు ధర్మము కొరకు చాలా త్యాగము చేసేవారు. నెలకు మూడు, నాలుగు, ఐద వందల రూ॥ వరకు చందా పంపేవారు. దైవ నిర్ణయము ప్రకారము పలు తప్పుడు నిర్ణయముల వలన వారి వ్యాపారము పూర్తిగా దిగజారెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఈ క్రింది దైవవాణి వారి గురించే అందెను.

**ఖాదర్ హై వో బార్‌గాహ్ జో టూటా కామ్ బనాదె　　　　బనా బనాయా తోడ్‌దే కోయి ఉస్కా భేద్ న పావే**

అనగా విచ్ఛిన్నమైన కార్యమును మంచిగా చేయు సర్వశక్తిమంతుడు అల్లాహ్‌యే. శ్రేష్టమైన కార్యమును కూడ విచ్ఛిన్నము చేయును, ఎవరు అతని రహస్యమును తెలుసుకోలేరు.

ఈ దైవవాణి అందినప్పుడు సేఠ్ గారి వ్యాపారము మెరుగగునని మొదటి వరుస గురించే ఆలోచించిరి. మొదట కార్యము చక్కదిద్దుకొనును తర్వాత విచ్ఛిన్నమగునని రెండవ వరుస గురించి ఆలోచించలేదు. ఈ దైవవాణి అందిన తర్వాత వ్యాపారము మరల మెరుగుపడెను. మంచి స్థితి ఏర్పడెను. కాని రెండవ సారి దిగజారెను. ఎంత వరకు దిగజారెననగా కొన్ని సార్లు ఆహారము కొరకు కూడ వారి వద్ద ఏమియును యుండెడిది కాదు. ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విచిత్ర పద్ధతిలో వారి గురించి ఇట్లు ప్రస్తావించిరి. సేఠ్ అబ్దుర్రహ్మాన్ హాజీ అల్లాహ్ రక్కా గారి వినమ్రత ఎంతో గొప్పది. ఇప్పుడు వారు ఐదు వందల రూపాయలను పంపిరి. వారి కష్టములను చూచి ఏదో ఒక వ్యాపరము మొదలు పెట్టగలరని లేదా స్టీలు దుకాణము ప్రారంభించగలరని వారికొక మిత్రుడు రెండు మూడు వేల రూపాయలిచ్చెను. వాటిలో నుండి ఐదు వందల రూ॥లను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు పంపుచు వారిట్లు వ్రాసిరి. చాలా కాలము నుండి నేను చందా పంపలేక పోయినాను. అల్లాహ్ తఆలా నాకు కొంత నగదు పంపినప్పుడు దీనిలో నుండి కొంతైనా ధర్మము కొరకు ఇవ్వకపోవడాన్ని నా అభిమానము భరించలేదు. సారాంశమేమనగా ధర్మ సేవ కొరకు వారిలో గొప్ప వినమ్రత యుండెను.

మరో చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలమును వర్ణించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. వారి ప్రకటన తరువాత వారే విధముగా మసీహ్ మౌవూద్ అయినారు. ఈ విధముగా వారు సందేశహరులు, ప్రవక్త కూడ. ఏదేని తమ స్వంత సామర్థ్యము వలన కాక ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో వారికీ స్థాయి లభించెను. అయినను ముస్లిములలోని అధికులు వారికి వ్యతిరేకమైరి. సర్వ ధర్మములకు వారు చాలంజ్ ఇచ్చినందున క్రైస్తవులు కూడ, హిందువులు కూడ వారికి విరుద్ధులైరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవమానించుటకు అనేక ప్రయత్నములు చేయబడినవి. వారిపై వాజ్యములు మోపబడినవి. ఎంతగా అనగా మూడు మూడు నెలలు ప్రభుత్వ సెలవులు తప్ప వరుసగా అనేక గంటలు న్యాయస్థానములో వారు నిలబడ వలసి వచ్చేది. ఒక రోజు న్యాయమూర్తి తమ శత్రుత్వము వలన మంచి నీళ్ళు త్రాగుటకు కూడ అనుమతించలేదు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. నేడు మనము ఈ విషయములను మరచిపోయినాము. కాని ఆ కాల విధేయుల కొరకు ఇది ఒక పెద్ద పరీక్షగా యుండెను. చక్రవర్తులు నీ వస్త్రముల నుండి శుభము అన్వేషింతురు, నిన్ను విశ్వసించనివారు ప్రపంచములో అల్ప జాతులుగా మారెదరని ఒక వైపు వారు అల్లాహ్ తఆలా వాగ్దానములను వినుచుండిరి. మరో వైపు వారిట్లు చూచుచుండిరి. నాలుగైదు వందల సామాన్య వేతనము పొందే ఒక హిందూ న్యాయమూర్తి వారిని నిలబెట్టించుకొని, మంచి నీళ్ళు కూడ త్రాగుటకు అనుమతించడం లేదు. తుదకు నిలబడి నిలబడి వారి తల త్రిప్పి, అలసిపోయేవారు. అల్లాహ్ తఆలా ఇంతటి గొప్ప వాగ్దానములు చేసే వ్యక్తి ఇతడేనా అని బలహీన విశ్వాసులు ఆశ్చర్యపడుదురు కావచ్చును. అనగా ఇవి కూడ పరీక్షలే. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. నాకిప్పటికి ఆ దృశ్యము గుర్తున్నది. ఆ రోజు ఒక తీర్మానము

వినిపించబడేది యుండెను. ప్రొఫెసర్ అనబడే వారొక మిత్రులు మన జమాఅత్‌లో యుండిరి. తీర్మానము వినిపించే సమయము వచ్చినప్పుడు న్యాయమూర్తి తప్పక శిక్షించును, ఖైదు శిక్ష విధించునని ప్రజలకు నమ్మకముండెను. వారిని అదుపులో తీసుకొనునని ఒక్క క్షణము కొరకు కూడ విధేయులకు ఆలోచన కలిగే అవకాశము లేకుండెను. ఆ రోజు న్యాయస్థానము వైపున జాగ్రత్త ఎక్కువ చూపబడెను. బందోబస్తు ఎక్కువ యుండెను. అనగా పోలీసులు అధికముగా యుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం న్యాయస్థానములోనికి వెళ్ళినప్పుడు మిత్రులు ప్రొఫెసర్ గారిని బయటే ఆపిరి. ఎందుకనగా వారు ఉద్రేకమైన స్వభావికులై యుండిరి. ప్రొఫెసర్ గారొక పెద్ద రాయిని ఒక వృక్షము క్రింద దాచిపెట్టి యుండిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒక పిచ్చివాని వలె రోధించుచు కేకలు వేయుచు ఒక్క సారిగా ఆ వృక్షము వైపు వారు పరుగెత్తి, రాయిని తీసుకొని వేగంగా న్యాయస్థానము వైపు పరుగెత్తిరి. జమాఅత్ సభ్యులు వారిని నిలువరించకపోయినచో వారు న్యాయమూర్తి తల పగులగొట్టేవారు. న్యాయమూర్తి తప్పక శిక్షించునని వారు భావించిరి. ఈ ఆలోచన ప్రభావము వల్లనే వారు కొట్టుటకు సంకల్పించిరి.

ఇటువంటి స్థితులలో కొందరి ప్రతిస్పందన ఇట్లు యుండును. బలహీన విశ్వాసులు ధర్మభ్రష్టులగుదురు. విధేయుల విశ్వాసము పెరుగును. కాని అధిక భావములు గల వారు ప్రొఫెసర్ గారి వలె ప్రభావితమై, కోపోద్రిక్తులై, తామే స్వయముగా ప్రతీకారము తీర్చుకొనే ఆలోచన కలిగిన వారు కూడ యుందురు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధన, శిక్షణ మనకు ఆదర్శము, ఒక ప్రణాళిక. మనము సదా ఓర్పు, సహనముతో పని చేయాలని గుర్తుంచుకోవలెను. అంతిమ ఫలితము అల్లాహ్ తఆలా తెలిపిన విధముగా వెలుడును. **ఇన్షాఅల్లాహ్**. సహనము, దుఆతో పని చేసిన వారు దీని దృశ్యములను తిలకింతురు. **ఇన్షాఅల్లాహ్**.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక వ్యక్తి గురించి ప్రస్తావించిరి. సహ్రీ గురించి వారికొక స్వంత అభిప్రాయముండెను. అల్లాహ్ తఆలా కూడ వారికి ఏ విధముగా మార్గదర్శనము చేసెనో, అది చాలా విచిత్రముగా యున్నది. ఇట్లనిరి. మన జమాఅత్‌లో ఒక వ్యక్తి యుండే వారు. ప్రజలు వారిని ఫిలాఫసర్ అనేవారు. ఇప్పుడు వారు మృతి చెందిరి. అల్లాహ్ తఆలా వారిని క్షమించుగాక! అతనికి మాట మాటకు తత్వములు గుర్తుచ్చేది. వాటిలోని కొన్ని మంచివి కూడ యుండెడివి. ప్రతి విషయములో ఒక క్రొత్త ఆలోచన కలిగినందుకు అతన్ని ఫిలాసఫర్ అని ప్రజలు పిలిచేవారు. ఒక సారి ఉపవాసము గురించి ప్రస్తావన వచ్చెను. సహ్రీ కొంచెం ఆలస్యముగా భుజించినను ఉపవాసము భగ్నమగునని ఈ మౌల్వీలు, ఫిఖా నిపుణులు అనవసర రాద్ధాంతం చేయుచున్నారని వారనిరి. 12 గం॥లు ఆకలితో యున్న వ్యక్తి 5 ని॥లు ఆలస్యముగా భుజించినచో ఏమగును. అతని ఉపవాసము భగ్నమైనదని మౌల్వీలు తక్షణమే ఫత్వా జారి చేయుదురు. దీనిపై అతను చాలా వాదించెను. ఉదయం అతడు భయపడుచు హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) వద్దకు వచ్చెను. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము నాటి విషయము. కాని హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) పవిత్ర ఖుర్ఆన్ పాఠము చెప్పేది. అందుకే అధికులు వారి సమావేశమునకు వచ్చేవారు. నేటి రాత్రి నన్ను కోపగించుకోనైనదని అనెను. ఏమైనదని వారినిరి. అతడిట్లనెను. ఉపవాసికుడు కొంచెం ఆలస్యముగా భుజించినా ఉపవాసము పూర్తి కాదని మౌల్వీలు అనవసర ప్రచారము చేయుచున్నారు, 12 లేదా 14 గం॥లు ఆకలితో యుంటున్న వ్యక్తి 5 నిమిషాలు ఆలస్యముగా భుజించడంలో అభ్యంతరమేమిటి? అని నేను వాదించితిని. ఈ వాదన అనంతరం నేను నిద్రకు ఉపక్రమించితిని. నేను స్వప్నములో ఇట్లు చూచితిని. ఒక దారం బెండను నేను ఒక వైపు ఒక మొలకు కట్టినాను. మరల దానిని రెండవ వైపు మొలకు కట్టుటకు పోతిని. ఆ మొలకు సమీపమున చేరగా రెండు అంగులాల దారము తక్కువగా తేలినది. ఏదో ఒక రకంగా దానిని మొలకు కట్టాలని నేను పదే పదే గుంజితిని. కాని నేను సఫలం కాలేదు. ఇలా నా దారం బెండ మొత్తం మట్టిలో కలిసి పోయి వృధా అయినదని నేను భావించితిని. ఎవరైనా నాకు సహాయం చేయడానికి రాగలరని నేను కేకలు వేయడం మొదలు పెట్టితిని. రెండు అంగుముల కొరకు నా దారం బెండ మొత్తం వృధా అయినది. ఇదే కేక వేయుచుండగా నేను నిద్ర లేచితిని. రెండు అంగుములు తక్కువ వున్నందున మొత్తం దారము వృధా అయినట్లే 5 ని॥ల ఆలస్యము వలన ఉపవాసము ఎట్లు పూర్తి అగునని ఈ స్వప్నము ద్వారా అల్లాహ్ తఆలా నాకు సమస్యను అర్థము చేయించినాడని నాకు తెలిపెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరచుగా ఒక సూఫీ వాక్యమును పంజాబీలో ప్రస్తావించేవారు. ఎవరో ఒకరి చెంతన నీవు చేరుము లేదా ఎవరో ఒకరు నిన్ను తన చెంతన చేర్చుకోవలెను.

అనగా ఈ జీవితము ఏ విధముగా యున్నదనగా ఎవరో ఒకరికి నీవు అంకితమగుము లేదా ఎవరైనా నీ వారు కావలెను. అల్లాహ్ తఆలా ఇదే అంశమును ప్రస్తావించుచు ఇట్లనెను. خَلَقَ الۡاِنۡسَانَ مِنۡ عَلَقٍ అనగా మానవునికి అతడు ఒక అంటుకొను రక్తపు మాంసముతో పుట్టించెను. ఎవరో ఒకరికి అంకితమగుట, లేనిచో మనశ్శాంతి పొందలేని స్వభావమును మానవునిలో అల్లాహ్ తఆలా పుట్టించెను. ఇహ, పరలోకము రెండు కలిగే, ఒకరికి అంకితమగు ఉత్తమ పద్ధతి ఏమనగా మానవుడు అల్లాహ్ తఆలాకు అంకితమై అందుకు కృషి చేయవలెను. ప్రేమ ప్రమాణము, అల్లాహ్ తఆలాతో సంబంధమును ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఈ ఉదా॥ ఒక పిచ్చివానిది. వారిప్పుడు మృతి చెందెను. అది ఒక పిచ్చివాని ఉదా॥ అయినను అతడు నా ఉపాధ్యాయుడు కూడ. కాని దీనితో ప్రేమ ఎంతో స్పష్టమగును. పాఠశాలలో బోధించే ఒక నా ఉపాధ్యాయుడు. అనంతరం ప్రవక్తుత్వ ప్రకటన కూడ చేసిరి. వారి పేరు మౌల్వీ యార్ ముహమ్మద్. వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఎంత ప్రేమ యుండెననగా దీని వల్లనే వారికి పిచ్చెక్కినది. అంతకు ముందు కూడ వారి మెదడులో ఏదో లోపము యుండవచ్చును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ప్రేమ పెరుగుచు పెరుగుచు వారి పిచ్చెక్కినట్లు మేము చూచితిమి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రతి భవిష్యవాణిని వారు తన గురించేనని చెప్పుకునేవారు. వారి ఎంత వరకు ముదిరినదనగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రేమలో పలు సార్లు కొన్ని అనవసర, అసమంజస చర్యలకు పాల్పడేవారు. ఉదా॥ వారు నమాజ్‌లోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శరీరముపై తన చెయ్యి త్రిప్పుటకు ప్రయత్నించేవారు. ఆ పిప్పి ముదిరిన రోజులలో వారొచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెనుక కూర్చోకుండా జాగ్రత్త పడుటకు హుజూర్ కొందరు వ్యక్తులను నియమించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంభాషించినప్పుడు, మాట్లాడినప్పుడు తమ తొడలపై తమ చేతిని కొట్టినట్లు చిన్న చిన్నగా వాల్చేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తమ హస్తమును ఊపినప్పుడు మౌల్వీ యార్ ముహమ్మద్ గారు వెంటనే దూకి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమీపమునకు చేరేవారు. మౌల్వీ గారు! మీరిదేమి చేసినారని ఎవరైనా అన్నప్పుడు నన్ను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంజ్ఞ చేసి పిలిచినారని వారు సమాధానము చెప్పేవారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఈ ఉదా॥ ను తెలిపి ఇట్లనిరి. ప్రేమ, అనురాగమునకు ఇదొక ఉదాహరణ. ప్రియుడు తమ వైపు చూడకున్నను, అనుకోకుండా కదిలిన హస్తమును చూచి కూడ తనను సమీపమునకు పిలిచినారని భావింతురు. కాని మనము అల్లాహ్ తఆలాను ప్రేమించుచున్నామని ప్రకటన చేయుదుము. నమాజ్ కొరకు రమ్మని, సఫలము వైపు రమ్మని అల్లాహ్ తఆలా నుండి స్పష్టమైన ప్రకటన వెలువడినను మనము నమాజుల వైపు పరుగెత్తము, జుమా కొరకు సన్నద్ధమై వెళ్లము.

కనుక ఇటు వైపు ప్రతి అహ్మదీ దృష్టి సారించవలెను. అల్లాహ్ తఆలా స్పష్టమైన పిలుపును వినుచు ఆ పిచ్చివాని వలె పరుగెత్తుకుంటూ రావలెను. మస్జిదులకు హాజరు కావలెను. ఇప్పుడు సెలవులైనందున పిల్లలు తమ తల్లిదండ్రులను తీసుకొని వచ్చుచున్నారు. కాని తరువాత క్రమ క్రమంగా హాజరు శాతం తక్కువగును. అందుకే గుర్తు కూడ చేయుచున్నాను. మన నమాజుల రక్షణ, హక్కు చెల్లించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కలిగించుగాక! (ఆమీన్) ✡ ✡ ✡

*Summary: Majlis Ansarullah Bharat, Translation: Hafiz Syed Rasool Niyaz, For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

BOOK POST (PRINTED MATTER)

To,
.........................................................................
.........................................................................
.........................................................................